# క్రైం కౌంటర్

ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం    తెలుగు దిన పత్రిక

సంపుటి : 01    సంచిక : 61    ప్రకాశం, ఆదివారం    30- 11 - 2025    పేజిలు : 4    వెల. 2 /-



రిపోర్టర్లు కావలెను

క్రైం కౌంటర్

తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో

- జిల్లా బ్యూరోలు
- జిల్లా ఇన్‌చార్జీలు
- నియోజక వర్గ ఇన్‌చార్జీలు

కావలెను.

సంప్రదించవలసిన మా ఫోన్ నంబరు

98497 07349


## ఆర్టీసీ బస్సు - కారు ఢీ..



**క్రైమ్ కౌంటర్ న్యూస్ ....ప్రకాశం జిల్లా....** దోర్నాల మండలం చింతల వద్ద శ్రీశైలం ఘాట్ రోడ్ లో ఆర్టీసీసూపర్ లగ్జరీ బస్సు - కారు ఢీ కొన్నాయి... ఈ ప్రమాదంలో కారు బోల్తా పడగా అందులో ఉన్న పలువురికి స్వల్ప గాయాలయ్యాయి. ఘాట్ రోడ్డులో ట్రాఫిక్కు అంతరాయం కలగడంతో పోలీసులు క్లియర్ చేశారు......

## ఉద్యోగులకు సకాలంలో సేవలను అందించాలి..

### ఖజానా శాఖ కార్యాలయ డైరెక్టర్ ఎన్. మోహన్ రావు

**క్రైమ్ కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు,** ఆయా శాఖల ఉద్యోగులు, విశ్రాంతి ఉద్యోగులకు సకాలంలో సేవలను అందించాలని రాష్ట్ర ఖజానా శాఖ కార్యాలయ డైరెక్టర్ ఎన్ ..మోహన్ రావు అన్నారు. ఒంగోలు జిల్లా ఖజానా శాఖకార్యాలయ మును శనివారం ఆయన తనిఖీ చేశారు. అనంతరం కనిగిరి వెళుతూ మార్గమధ్యంలో ఉప ఖజానా శాఖ కార్యాలయమును ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగులు, సిబ్బందికి ఫర్నిచర్, తదితరవి ఉన్నాయా లేవా సిబ్బందిని అడిగితే తెలుసుకున్నారు. రాష్ట్రంలో 206 ఉప ఖజానా శాఖ కార్యాలయాలు ఉన్నాయని చెప్పారు. ఉద్యోగులకు పిఆర్సి, ఇంక్రిమెంట్లు, తదితర వాటిని సకాలంలో అందజేయాలని పేర్కొన్నారు. రెండువేల మంది ఉద్యోగులు, 2010 పింఛన్దారులు కేవలం పొందుతున్నారని తెలియజేశారు. ప్రతి సంవత్సరం ఉద్యోగులు లైఫ్ లైవ్ ధ్రువీకరణ పత్రాలను ఆన్లైన్లో నమోదు చేసి పంపించాలన్నారు. ఉద్యోగులు సిబ్బంది ఎవరైనా మరణిస్తే రూ మట్టి ఖర్చుల కింద 25 వేల రూపాయలను పింఛన్దారులకు అందజేస్తామని ఆయన స్పష్టం చేశారు. ఆయన వెంట డిటి అండ్ఏఓ జగన్నాథం, ఏటిఓ రవికుమార్, ఎస్ టి ఓ షేక్ మీరవాలి, ఒంగోలు ఎస్ టి ఓ వరకుమార్, సిబ్బంది మల్లికార్జున, జగదీష్, పణి%శీ% ద్ర, జిందాషా,



కృష్ణ, తదితరులు ఉన్నారు.

## పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత: బైరెడ్డి, దారపనేని



**పామూరు, నవంబర్ 29, క్రైం కౌంటర్** కనిగిరి నియోజకవర్గం పామూరు మండలంలోని అను మునిగిరి ప్రాంతంలో కాశీనాయన అన్నదాన సేవా సత్రంలో శనివారం తెలుగుదేశం పార్టీ నాయకులు కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్, పామూరు సింగిల్ విండో మాజీ అధ్యక్షులు బైరెడ్డి జయరామిరెడ్డి కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశాలతో పర్యావరణ పరిరక్షణ కోసం 200 మొక్కలు నాటే కార్యక్రమములో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు ఇరువురు మాట్లాడుతూ రాబోయే రోజుల్లో కాలుష్యం వల్ల ప్రమాదం పొంచి ఉందని ప్రతి ఒక్కరూ పర్యావరణానికి సహకరించి మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని కోరారు. కాలుష్య ప్రమాదం వల్ల ఎటువంటి విపత్తులు తలెత్తకుండా ప్రతి ఒక్కరూ ముందు జాగ్రత్తగా పచ్చదనాన్ని ప్రతి ఇంటి ముందు విరసిల్లే విధంగా చేయాలని బైరెడ్డి, దారపనేని పేర్కొన్నారు. స్వచ్ఛభారత్, స్వచ్ఛ్ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటే కార్యక్రమాన్ని బాధ్యతగా తీసుకుని మొక్కలు నాటి కాలుష్యాన్ని నివారించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని బైరెడ్డి, దారపనేని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తూర్పు కోడిగుడ్లపాడు గ్రామ దారపనేని నరసింహనాయుడు పాల్గొన్నారు.

## యువతరం ఆలోచనలు మారాలి..ఎమ్మెల్యే నాగేశ్వరరావు




**క్రైమ్ కౌంటర్ ప్రతినిధి టి. నాగ బ్రహ్మం కందుకూర్ రూరల్ ,**రోజురోజుకీ టెక్నాలజీ పరంగా వస్తున్న పెను మార్పులను గమనిస్తూ విద్యార్థులు అప్డేట్ కావాలని, అందుకు సంబంధించిన కోర్సులపై పట్టుసాధిస్తే భవిష్యత్తు బాగుంటుందనిఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు అన్నారు. రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో, కందుకూరులోని శ్రీ గాయత్రీ విద్యా పరిషత్ డిగ్రీ కళాశాలలో జాబ్ మేళా శనివారం జరిగింది., ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డేటాసైన్స్, ఫార్మా లాంటి రంగాల వైపు యువత దృష్టి సారించాలని పిలుపునిచ్చారు. ప్రధానంగా టెక్నికల్ కోర్సులు నేర్చుకుంటే, భవిష్యత్తులో ఉద్యోగాలకు రక్షణ ఉంటుందన్నారు. నారా చంద్రబాబు నాయుడు సారధ్యంలోని కూటమి ప్రభుత్వం, అలాంటి కోర్సులలో శిక్షణ ఇప్పించేందుకు పెద్ద ఎత్తున కేంద్రాలు ఏర్పాటు చేస్తోందని చెప్పారు. చంద్రబాబు నాయుడు ముందు చూపుతో వ్యవహరించి ఇంజనీరింగ్ కాలేజీలకు అనుమతులు ఇచ్చిన కారణంగానే, నేడు ప్రతి ఊరిలో 50 నుంచి 100 మంది వరకు సాఫ్ట్వేర్ ఇంజనీర్లు తయారయ్యారని గుర్తు చేశారు. కందుకూరు నియోజకవర్గం నుంచి ఇప్పటికి 40 వేల మందికి పైగా వలసలు వెళుతున్నారని, ఇకనుంచి ఆ వలసలు ఉండవని అన్నారు. వచ్చే ఏడాది నుంచి రామాయపట్నం పోర్టు కార్యకలాపాలు మొదలవుతాయని చెప్పారు. 90 వేల కోట్లతో బీపీసీఎల్, 50వేల కోట్లతో ఇండోసోల్ పరిశ్రమలు ఏర్పాటు కాబోతున్నాయని చెప్పారు. అలాగే పోర్టుకు అనుసంధానంగా ఎన్నో పరిశ్రమలు వస్తాయన్నారు. రాబోయే రెండు మూడు ఏళ్లలో నియోజకవర్గం పారిశ్రామిక హబ్ గా మారటం ఖాయమని తెలిపారు. రాష్ట్రం విడిపోయినప్పటి నుంచి చంద్రబాబు నాయుడు గారు ఎంతో కష్టపడుతూ యువతకు పెద్ద ఎత్తున ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నారని గుర్తు చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే 16,000 టీచర్ పోస్టులు, సుమారు 6000 కానిస్టేబుల్ పోస్టులను భర్తీ చేసిందన్నారు. గతంలో డీఎస్సీలను పరిశీలిస్తే, చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్న సమయాలలో 8 సార్లు డీఎస్సీలు నిర్వహించి, పెద్ద ఎత్తున ఉపాధ్యాయులను రిక్రూట్ చేశారని అన్నారు. ప్రతి నియోజకవర్గ కేంద్రంలో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ఏర్పాటుచేసి నిరుద్యోగ యువతీ యువకులకు శిక్షణ ఇస్తున్నారని తెలిపారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఉద్యోగ ఉపాధి అవకాశాల పైన ఎక్కువగా దృష్టి సారించారని, ఆయన సారధ్యంలో విద్యావ్యవస్థ బ్రహ్మాండంగా పనిచేస్తుందని తెలియజేశారు. త్వరలో కందుకూరులో తన సొంత నిధులతో మెగా జాబ్ మేళా నిర్వహించేందుకు ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. ఇలాంటి జాబ్ మేళాలను యువతీ యువకులు సద్వినియోగం చేసుకొని భవిష్యత్తు బాగు చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు గాయత్రి కాలేజీ ప్రిన్సిపాల్ సి. హెచ్ రామకృష్ణ, భరద్వాజ, గీతా శ్రీనివాసరావు, శ్రీవిద్య హై స్కూల్ కరస్పాండెంట్ రమణయ్య వివిధ కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

## నేడు ఈ జిల్లాలకు రెడ్ అలర్ట్




నైరుతి బంగాళాఖాతం ఆనుకుని ఉన్న శ్రీలంక తీరంలో దిత్వా తుఫాను ప్రభావం కొనసాగుతోందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ తెలిపారు. ఈ నేపథ్యంలో నెల్లూరు, తిరుపతి, చిత్తూరు జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేశారు. ప్రకాశం, కడప, అన్నమయ్య జిల్లాలకు ఆరెంజ్, గుంటూరు, బాపట్ల, పల్నాడు, నంద్యాల, కర్నూలు, అనంతపురం, సత్యసాయి జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ చేశారు.

## న్యూఢిల్లీతో సైనిక ఒప్పందానికి మాస్కో ఆమోదం..

న్యూఢిల్లీ వేదికగా వచ్చే నెల మొదటి వారంలో జరగబోయే భారత్, రష్యా వార్షిక శిఖరాగ్ర సదస్సు యావత్తు ప్రపంచం దృష్టిని ఆకర్షిస్తోంది. ఇందుకు కారణం నాలుగేళ్ల తర్వాత రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ భారత్‌కు రానుండగా.. ఉక్రెయిన్‌తో యుద్ధం మొదలైన అనంతరం ఇదే మొదటిసారి కావడం గమనార్హం. అంతేకాదు, రష్యా నుంచి నుంచి చమురు కొనుగోలు చేస్తోందన్న ఆరోపణలతో భారత్‌పై అమెరికా అధ్యక్షుడు సుంకాలు విధించిన నేపథ్యంలో మాస్కో అధినేత భారత పర్యటన మరింత ప్రాధాన్యతను సంతరించుకుంది. డిసెంబరు 4,5 తేదీల్లో పుతిన్ భారత్‌లో పర్యటిస్తున్న విషయం తెలిసిందే.

కాగా, పుతిన్ పర్యటనకు ముందు రష్యా కీలక నిర్ణయం తీసుకుంది. భారత్‌తో చేసుకున్న సైనిక ఒప్పందాన్ని మాస్కో పార్లమెంట్‌లో ఆమోదం తెలుపనున్నటు తెలుస్తోంది. అధికార వర్గాలు ఈ మేరకు సమాచారం ఇచ్చినట్టు మీడియాలో కథనాలు వెలువడుతున్నాయి. ఈ ఒప్పందంతో భారత్- రష్యాల మధ్య సైనిక సహకారం మరింత బలోపేతం కానుంది. ఈ ఏడాది ఫిబ్రవరి 18న భారత్- రష్యాల మధ్య సైనిక ఒప్పందం కుదిరింది. ఆ దేశ రక్షణ మంత్రి అలెగ్జాండర్ ఫోమిన్, రష్యాలో భారత రాయబారి వినయ్ కుమార్‌లు ఇందుకు సంబంధించిన ఒప్పంద పత్రాలపై సంతకాలు చేశారు.

ఆ దేశ పార్లమెంట్ డుమా తన రాటిఫికేషన్ డేటాబేస్‌లో రష్యా ప్రభుత్వ నోట్‌తో పాటు %=జుూాూ%ను అప్‌లోడ్ చేసింది. 'ఈ ఒప్పందం ఆమోదం సైనిక రంగంలో రష్యా, భారతదేశం మధ్య సహకారాన్ని బలోపేతం చేస్తుందని రష్యా ప్రభుత్వం విశ్వసిస్తుంది' అని పేర్కొంది. భారత్- రష్యా 23వ వార్షిక శిఖరాగ్ర



సదస్సు కోసం డిసెంబరు 4-5 తేదీల్లో పుతిన్ న్యూఢిల్లీలో పర్యటించనున్నట్లు అధ్యక్ష భవనం క్రెమ్లిన్ ఓ ప్రకటనలో తెలిపింది. భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఆహ్వానం మేరకు పుతిన్ వెళ్తున్నట్టు పేర్కొంది. ఈ సందర్భంగా పుతిన్, మోదీల మధ్య ద్వైపాక్షిక సమావేశం జరగనుంది. అలాగే, భారత రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము.. పుతిన్‌కు ప్రత్యేక విందు ఇవ్వనున్నారు. అంతేకాదు, ఇరుదేశాల మధ్య పలు కీలక ఒప్పందాలు జరిగే అవకాశం ఉన్నట్లు సమాచారం.

# కొన్ని దశాబ్దాలుగా మానవ సమాజం పైన పెను ప్రమాదం చూపిస్తున్న హెచ్ఐవి ఎయిడ్స్ వ్యాధిని సమూలంగా నిర్మూలించాలి


















**క్రైమ్ కౌంటర్ న్యూస్.....ప్రకాశం జిల్లా.....** కొన్ని దశాబ్దాలుగా మానవ సమాజం పైన పెను ప్రమాదం చూపిస్తున్న హెచ్ఐవి ఎయిడ్స్ వ్యాధిని సమూలంగా నిర్మూలించాలంటే యువత చైతన్యమై ఈ వ్యాధి పట్ల అప్రమత్తమై ఈ వ్యాధి ఏ విధంగా మనుషులకి సోకుతుందనే విషయాన్ని పూర్తిస్థాయిలో తెలుసుకుని మీరు ప్రజలకు ఈ వ్యాధి సోకకుండా చూడాలని,జీవితం ఎన్నో అద్భుతమైన రంగుల మయంగా ఉంటుందని నేను అటువంటి జీవితాన్ని చిన్న వయసులోనే ఈ వ్యాధి బారిన పడి యువత తన ప్రాణాలు కోల్పోతున్నారని జీవితాన్ని ఆవేశంతో తొందరపాటు నిర్ణయాలు తీసుకుని విచ్చలవిడి శృంగారంలో పాల్గొనడం వల్ల ఈ వ్యాధి సంక్రమిస్తుందని సురక్షితమైన లైంగిక అలవాటులను అలవర్చుకోవాలని బాపట్ల జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె.విజయమ్మ పేర్కొన్నారు,డిసెంబర్ 1 అంతర్జాతీయ ఎయిడ్స్ దినం పురస్కరించుకుని ఆంధ్రప్రదేశ్ ఎయిడ్స్ నియంత్రణ సంస్థ వారి ఆదేశాల మేరకు బాపట్ల జిల్లా వైద్యారోగ్య శాఖ, జిల్లా హెచ్ఐవి ఎయిడ్స్ నియంత్రణ సమీకృత వ్యూహం దిషా శనివారం బాపట్లలోని అంబేద్కర్ మార్గం లో ముగ్గుల పోటీ వివిధ స్వచ్ఛంద సంస్థల మహిళా సిబ్బందితోమరియు బాపట్లలోని పి. ఎస్. కె నర్సింగ్ కాలేజీ విద్యార్థినిలతో ముగ్గుల పోటీల కార్యక్రమం నిర్వహించడం జరిగినది, డాక్టర్ కె విజయమ్మ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు క్రమం తప్పకుండా రక్త పరీక్షలు చేయించుకోవలసిన అవసరం ఉందని, హెచ్ఐవి ఎయిడ్స్ బాధితులు పట్ల వివక్షత వీడు నాడాలని, హెచ్ఐవి ఎయిడ్స్ బాధితులు హెచ్ఐవి ఎయిడ్స్ బాధితుల క్రమం తప్పకుండా ఏ ఆర్ టిమందులు వాడుకునే విధంగా చూడాలని, హెచ్ఐవి ఎయిడ్స్ నియంత్రణ నిర్మూలన చట్టం 2017 పైన మరియు హెచ్ఐవి ఎయిడ్స్ జాతీయ టోల్ ఫ్రీ 1097 పైన ప్రతి ఒక్కరికి అవగాహన కలిగించాలని హెచ్ఐవి ఎయిడ్స్ లేని సమాజాన్ని నిర్మించడానికి అందరం కలిసికట్టుగా పని చేద్దాం అని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో డాక్టర్ కే లలిత రాజేశ్వరి, డాక్టర్ ప్రవీణ్, డాక్టర్ మౌనిక బాపట్ల జిల్లా దిషా క్లినికల్ సర్వీసెస్ ఆఫీసర్ ఎం.చైతన్య కుమార్, క్లస్టర్ ప్రీవియషన్ ఆఫీసర్ పి.కిరణ్ కుమార్ హెల్ప్ స్వచ్ఛంద సంస్థ టి ఐ మేదరమెట్ల ప్రాజెక్టు డైరెక్టర్ బి వి సాగర్ గ్రామ సిరి టి. ఐ ప్రోగ్రాం మేనేజర్ ఏ.శ్రీనివాస్ రెడ్డి, చీరాల మహిళా మండలి ప్రోగ్రామ్ మేనేజర్ కె వెంకట్రావు పి.ఎస్. కే నర్సింగ్ కాలేజ్ విద్యార్థినిలు కళాశాల సిబ్బంది జిల్లాలోని వివిధ స్వచ్ఛంద సంస్థల ఔట్ ఈచ్ వర్కర్స్ పీఏలు సిబ్బంది పాల్గొన్నారు....

# భారీ వర్షాల హెచ్చరిక నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి..

**మత్స్యకారులు ఎవ్వరూ వేటకు వెళ్ళరాదు..**

**ప్రజల సహాయార్థం కలెక్టరేట్‌లో కంట్రోల్ రూం ఏర్పాటు!**

**కలెక్టరేట్ కంట్రోలు రూం నెంబర్లు : 0861 - 2331261, 7995576699 జేసి మొగిలి వెంకటేశ్వర్లు**

**నెల్లూరు, కంచర్ల మల్లికార్జున రావు క్రైమ్ కౌంటర్ ప్రతినిధి** నైరుతి బంగాళాఖాతంలో ఏర్పడిన దిత్వా తుఫాన్ వాయుగుండంగా బలపడే అవకాశం ఉందన్నారు. దీని ప్రభావంతో.. జిల్లాలో ఈ నెల 30, డిసెంబర్ 1వ తేది వరకు రెండు రోజుల పాటు ఒక మోస్తరు నుండి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రజలు, మత్స్యకారులు అప్రమత్తంగా ఉండాలని జేసి మొగిలి వెంకటేశ్వర్లు అన్నారు. ఈ మేరకు శనివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు.

లోతట్టు ప్రాంతాలు,తీరా ప్రాంతాల్లో నివసించే ప్రజలను అప్రమత్తం చేయాలని, అవసరమైతే సురక్షిత ప్రాంతాలకు తరలించే ముందస్తుగా ఏర్పాట్లు సిద్దం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. మత్స్యకారులు ఎవ్వరూ వేటకు వెళ్ళరాదని ఆయన సూచించారు.నీటిపారుదల, ఆర్ డబ్ల్యూఎస్, విద్యుత్తు, ఆర్ అండ్ బి, పీఆర్, వ్యవసాయ, పశుసంవర్ధక, పంచాయతీ రాజ్, మున్సిపల్, శాఖలతో పాటు అన్ని లైన్ డిపార్ట్మెంట్లు 24/7 అప్రమత్తంగా ఉంటూ..తగు ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు.

కలెక్టరేట్‌లో కంట్రోలు రూం ఏర్పాటు : జేసి

భారీ వర్షాల దృష్ట్యా ప్రజలకు అత్యవసర సేవలు అందించేందుకు కలెక్టరేట్‌లో కంట్రోలు రూంను ఏర్పాటుచేసినట్లు జేసి మొగిలి వెంకటేశ్వర్లు తెలిపారు. వర్షాల వలన ఇబ్బందులు తలెత్తితే కంట్రోలు రూం నెంబర్లు : 0861- 2331261, 7995576699 నెంబర్లకు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని ఆయన సూచించారు. కంట్రోలు రూంలో 24 గంటలు విధులు నిర్వహించేలా సిబ్బందికి ఉత్తర్వులు జారీ చేసినట్లు చెప్పారు.అలాగే అందరూ ఆర్డీవోలు తమ తమ కార్యాలయాల్లో కంట్రోలు రూములను ఏర్పాటు చేయాలని ఆదేశించామన్నారు.

భారీ వర్షాల నేపథ్యంలో జేసి మొగిలి వెంకటేశ్వర్లు ప్రజలకు చేసిన సూచనలు :

భారీ వర్షాలు కురిసేటప్పుడు అత్యవసరమైతేనే ప్రజలు బయటికి రావాలి.నదులు, వంకలు పరివాహ ప్రాంతాలు, అన్ని లోతట్టు ప్రాంతాల్లో ని ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.

భారీవర్షాలతో పొంగిపొర్లే వాగులు, కాలువలు, రోడ్లు ,కల్వర్టులు, మ్యాన్ హెూల్స్ కు దూరంగా ఉండాలి

భారీవర్షం పడేప్పుడు బయట ఉన్నట్లయితే ఒరిగిన విద్యుత్ స్థంబాలు, తీగలు, చెట్లు, హెూర్డింగ్స్ క్రింద ఉండరాదులి

వర్షాలతో పాటు పిడుగులు పడే అవకాశం ఉన్నందున పొలాల్లో పనిచేసే రైతులు, కూలీలు, పశు-గొర్రెల కాపరులు చెట్లు క్రింద, పోల్స్, టవర్స్ క్రింద ఉండరాదు

నదులు, వంకలు పరివాహ ప్రాంతాలు, అన్ని లోతట్టు ప్రాంతాల్లో ని ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.

భారీ వర్షాల వల్ల చెరువులు, కాలువలకు గండ్లు పడే అవకాశం ఉండొచ్చు. ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, అవసరమైన ఇసుక బ్యాగ్స్ ను సిద్ధంగా ఉంచుకోవాలని అధికారులకు ఆదేశం.

పూరి గుడిసెలు, పాత మిద్దెలు, మట్టితో కట్టిన ఇళ్ళల్లో నివసిస్తున్న ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

వర్షాకాలంలో విద్యుత్ ప్రమాదానికి గురికాకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు..

తడిసిన కరెంట్ స్థంబాలను ముట్టుకోరాదులితడిసిన చేతులతో స్టార్టర్లు కానీ మోటార్లు కానీ ముట్టుకోరాదు.

విద్యుత్ లైన్ కు తగులుతున్న చెట్లను ముట్టుకోరాదు.

విద్యుత్ లైన్ కు చెట్టు కొమ్మలు తగిలితే సంబంధిత అధికారికి తెలియచేయవలెను.

పార్కులలో గాని స్టేడియంలో గాని విద్యుత్ స్తంభాలు ముట్టుకోరాదు.

ఇంట్లో ఉన్న స్విచ్ బోర్డు లను తడి చేతులతో ముట్టుకోరాదు..

బయట పెట్టిన లైట్లు నీటితో తడవకుండా చూసుకోవాలి.లి

కరెంటు కు సంబంధించిన వస్తువులు తడి చేతులతో ముట్టుకోరాదు.

చిన్న పిల్లలను కరెంటు వస్తువుల వద్దకు రాకుండా చూసుకోవాలి.

ఉతికిన బట్టలు ఇనుప తీగలపై వేయకూడదు..

గాలి,దుమారం,వర్షం వలన తెగిన విద్యుత్ వైర్లను ముట్టుకోరాదు.

ఇంట్లో ఉన్న వాటర్ హీటర్ యొక్క స్విచ్ ఆఫ్ చేసి ప్లగ్ తీసిన తర్వాతనే నీళ్లు పెట్టిన వస్తువును ముట్టవలెను.లి

ఉరుములు మెరుపులతో వర్షం పడేటప్పుడు డిష్ కనెక్షన్ తీసివేయవలెను.

వర్షం పడుతున్నప్పుడు టీవీ,ఫ్రిడ్జ్ , కంప్యూటర్ ల యొక్క స్విచ్ లను ఆఫ్ చేయవలెను, లేనిచో వైర్లు షార్ట్ సర్క్యూట్ అయ్యే అవకాశం ఉంటుంది.

కరెంటు లైన్ క్రింద సెల్ ఫోన్ మాట్లాడకూడదు.

ఇంట్లోకి వచ్చే సర్వీస్ వైర్ ఏమైన డ్యామేజ్ అయినచో సంబంధించిన అధికారి జే ఎల్ ఎమ్, ఏఎల్ఎం, ఎల్ ఎం, ఈ దృష్టికి తీసుకెళ్లాలి.

# ఆ భూముల్ని కూడా రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. సాదా బైనామాల క్రమబద్ధీకరణకు గడువును 2027 డిసెంబర్ 31 వరకు పొడిగించింది. ఒప్పంద పత్రాల ద్వారా భూములు కొనుగోలు చేసిన వారికి రిజిస్ట్రేషన్ చేసుకునే అవకాశం కల్పిస్తుంది. మంత్రిమండలి ఈ ప్రతిపాదనకు ఆమోదం తెలిపింది. ఈ సౌకర్యం కేవలం గ్రామీణ ప్రాంతాల్లోని వ్యవసాయ భూములకు మాత్రమే వర్తిస్తుంది. భూమిని అమ్మే వ్యక్తి తప్పనిసరిగా చిన్న లేదా సన్నకారు రైతు అయి ఉండాలి. ఈ క్రమబద్ధీకరణ ప్రక్రియలో భాగంగా, అర్హులైన రైతులకు కొన్ని రాయితీలు కూడా లభిస్తాయి. వారికి బదిలీ సుంకం, రిజిస్ట్రేషన్ రుసుములు, స్టాంప్ డ్యూటీ వంటివి చెల్లించాల్సిన అవసరం లేదు. ఈ మినహాయింపుల వల్ల చిన్న, సన్నకారు రైతులపై ఆర్థిక భారం గణనీయంగా తగ్గుతుంది. భూ రికార్డులను సరిచేసుకోవడం వారికి మరింత సులభతరం అవుతుంది. ఈ నిర్ణయం రైతుల సంక్షేమానికి దోహదపడుతుందని ప్రభుత్వం భావిస్తోంది. ఏపీ కేబినెట్ సమావేశంలో మరికొన్నినిర్ణయాలు తీసుకున్నారు.

ఒడిశా పవర్ కన్సార్షియం లిమిటెడ్‌కు (ఓపీసీఎల్) బలిమెల, జ్వాలాపుట్ డ్యామ్‌ల విద్యుత్ సరఫరాకు సంబంధించిన ప్రతిపాదనకు ఆమోదం తెలిపింది. ఈ ఒప్పందంలో భాగంగా, నియంత్రణ కమిషన్ నిర్ణయించిన టారిఫ్‌లో 50% విద్యుత్తును రాష్ట్రానికి అందించాలనే షరతుతో ఈ ఆమోదం లభించింది. ఇక టిడ్కో గృహాల విషయానికొస్తే, వాటి నిర్మాణంలో పురోగతిని సమీక్షించడానికి సీఎం చంద్రబాబు చర్యలు తీసుకున్నారు. టిడ్కోపై ఏర్పాటు చేసిన సాంకేతిక కమిటీ సమర్పించిన నివేదికను క్షుణ్ణంగా అధ్యయనం చేయడానికి ఒక మంత్రుల బృందాన్ని నియమించాలని ఆయన ఆదేశించారు. ఈ బృందం నివేదికను సమగ్రంగా పరిశీలించి, టిడ్కో గృహాల నిర్మాణాన్ని ఎలా ముందుకు తీసుకెళ్లాలో నిర్ణయం తీసుకుంటుంది. ప్రభుత్వం వచ్చే ఉగాది నాటికి 1.44 లక్షల టిడ్కో గృహాలను అర్హులైన లబ్ధిదారులకు అందజేయడానికి అన్ని విధాలా ప్రయత్నిస్తోంది. ఈ గృహాల నిర్మాణం వేగవంతం చేయడానికి అవసరమైన చర్యలు తీసుకుంటున్నారు.



కాకినాడ జిల్లా కొత్తపల్లి మండలంలో ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫారిన్ ట్రేడ్ క్యాంపస్ నిర్మాణానికి మంత్రిమండలి ఆమోదం తెలిపింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చెరో 50 శాతం నిధులు సమకూర్చుకునే సవరించిన నిధుల నమూనా ప్రకారం ఈ ప్రతిపాదనకు ఆమోదం లభించింది. ఈ ప్రాజెక్టు అంచనా వ్యయం రూ.229.81 కోట్లు కాగా, నిర్వహణ వ్యయం రూ.40 కోట్లుగా ఉంది. ఈ ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫారిన్ ట్రేడ్ క్యాంపస్ నిర్మాణం విదేశీ వాణిజ్యం, మార్కెట్ యాక్సెస్, పెట్టుబడి ప్రోత్సాహక విధానాల రూపకల్పనకు ఎంతగానో ఉపయోగపడుతుంది. ఈ మేరకు ఏపీ కేబినెట్ పలు కీలక నిర్ణయాలు తీసుకుంది.

## ఎమ్మెస్సార్ వర్ధంతి ఏర్పాట్లు పరిశీలన



**ఒంగోలు క్రైమ్ కౌంటర్ ప్రతినిధి,**మాజీ పార్లమెంట్ సభ్యులు కీ.శే.మాగుంట సుబ్బారామరెడ్డి గ 30 వ వర్ధంతి సందర్భంగా పివిఆర్ గ్రౌండ్స్ లో కార్యక్రమ ఏర్పాట్లను నాగారెడ్డి లక్ష్మినారాయణ రెడ్డి బెజవాడ సురేష్ రెడ్డి అయినాబత్తిన ఘనశ్యామ్ తాతా ప్రసాద్ బెల్లం సత్య కుప్ప రంగ సాయి ఆత్మకూరి బ్రహ్మయ్య పాలపర్తి శీనా రెడ్డి , అయినా బత్తిన కృష్ణారావుప్రసాద్ పలువురు నాయకులు కార్యకర్తలు పరిశీలించారు.

## త్రిబుల్ ఐటీ కొరకు గ్రామాల్లో ప్రచార జీబు జాతర



**పామూరు, నవంబర్ 29, క్రైం కౌంటర్** దూబగుంట్ల గ్రామంలో త్రిబుల్ ఐటీ కాలేజీని అక్కడే స్థాపించాలని కోరుతూ సిపిఎం ఆధ్వర్యంలో శనివారం మండలంలోని అన్ని గ్రామాల్లో ప్రచార జాత కొనసాగింది. ఈ సందర్భంగా సిపిఎం కార్యవర్గ సభ్యులు కాలే శంకర్ మాట్లాడుతూ పాలకులు విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని మారుమూల ప్రాంతమైన దూబగుంట్ల గ్రామంలో చంద్రబాబు నాయుడు 2018 ఆగస్టు 7 వ తేదీన భూమి పూజ చేసిన స్థలములో తిరిగి కాలేజీని స్థాపించాలని కోరారు. పక్షమ ప్రాంతానికి ఏకైక అభివృద్ధి సంస్థ కాలేజీ అని గుర్తు చేశారు. ప్రతి గ్రామంలో ప్రజలు ఐక్యమై ఒకటో తేదీన జరుగు పాదయాత్రలలో హాజరై అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. రాజకీయాలకు అతీతంగా ప్రతి ఒక్కరు హాజరుకావాలని పిలుపునిచ్చారు. వెలుగొండ ప్రాజెక్టు నిధులు కేటాయించి వ్యవసాయ అభివృద్ధి చేయాలని నష్టపోయిన రైతులకు ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ ప్రచార కార్యక్రమంలో సిపిఎం నాయకులు చల్లా వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## చంద్రబాబు అధికారంలోకి రాగానే భూముల ధరలు తగ్గాయన్న అంబటి



ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి విస్తరణ కోసం ప్రభుత్వం మరోసారి భూసేకరణకు సిద్ధమవుతున్న నేపథ్యంలో వైసీపీ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబు తీవ్ర విమర్శలు చేశారు. అమరావతి కథ ఒక అంతులేని కథలా మారిందని ఆయన ఎద్దేవా చేశారు. చంద్రబాబునాయుడు అధికారంలోకి వచ్చిన వెంటనే అమరావతిలో భూముల ధరలు పడిపోయాయని వ్యాఖ్యానించారు.రాజధాని పేరుతో చంద్రబాబు ప్రజలను మభ్యపెడుతూ దోచుకుంటున్నారని అంబటి రాంబాబు ఆరోపించారు. ఇప్పటికే రాజధాని కోసం రైతులు 35 వేల ఎకరాల భూములు త్యాగం చేశారని గుర్తుచేశారు. ప్రభుత్వ భూములతో కలిపి మొత్తం 50 వేల ఎకరాలతో ప్రపంచంలోనే అత్యుత్తమ రాజధాని నిర్మిస్తానని గతంలో చంద్రబాబు ప్రగల్భాలు పలికారని విమర్శించారు. ఇప్పుడు మళ్లీ భూసేకరణకు ఎందుకు సిద్ధమవుతున్నారని ఆయన ప్రశ్నించారు.ప్రభుత్వ నిర్ణయాల వల్ల అమరావతి రైతుల పరిస్థితి అత్యంత దారుణంగా తయారైందని అంబటి ఆవేదన వ్యక్తం చేశారు. రాజధాని నిర్మాణంపై స్పష్టత ఇవ్వకుండా, పదేపదే భూసేకరణ అనడం రైతులను ఇబ్బందులకు గురి చేయడమేనని ఆయన అన్నారు. ప్రభుత్వ తీరుతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని తెలిపారు.

# కందుకూరును ప్రకాశం జిల్లాలో చేర్చడం..

## ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావుకు ఘన సన్మానం



**క్రైమ్ కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు** ,పట్టణ తెలుగుదేశం పార్టీ జేఏసీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ని శనివారం వేరువేరుగా కలిసి ఘనంగా సత్కరించారు. నెల్లూరు జిల్లాలో చేర్చబడ్డ కందుకూరును తిరిగి ప్రకాశం జిల్లాలో కలిపేందుకు ఆయన చేసిన కృషిని ఈ సందర్భంగా నాయకులు ప్రశంసించారు.

గత ప్రభుత్వంలో కందుకూరు ప్రజల అభీష్టానికి విరుద్ధంగా నియోజకవర్గాన్ని నెల్లూరు జిల్లాలో చేర్చిన విషయాన్ని ప్రజలు మరువలేరని జేఏసీ నాయకులు పేర్కొన్నారు. అప్పట్లో 55 రోజులపాటు వివిధ ఆందోళనలు జరిగినప్పటికీ, వారి మనోభావాలను ప్రభుత్వం పట్టించుకోలేదని తెలిపారు.

అయితే, గత సార్వత్రిక ఎన్నికల సమయంలో ప్రతిపక్ష నేతగా ఇంటూరి నాగేశ్వరరావు ఇంటింటికి వెళ్లి ప్రజలకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చినట్లు జేఏసీ సభ్యులు గుర్తుచేశారు. అలాగే 'యువగళం' పాదయాత్రలో నారా లోకేష్ ని కలిసిన ఇంటూరి ప్రజల తరఫున సమస్యను వివరించి తిరిగి ప్రకాశం జిల్లాలో చేర్చే హామీ తెచ్చిన విషయాన్ని నాయకులు ప్రశంసించారు.

ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఉప ముఖ్యమంత్రికొణిదల పవన్ కళ్యాణ్ , మంత్రి నారా లోకేష్ ప్రజల అభీష్టం మేరకు కందుకూరును తిరిగి ప్రకాశం జిల్లాలో చేర్చినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

కందుకూరు ప్రజల సమస్యను నిరంతరం ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి, పట్టుదలతో కృషి చేసిన ఎమ్మెల్యే ఈ విజయంలో ప్రధాన పాత్రధారి అని జేఏసీ నాయకులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, గుడ్లూరు మండల పార్టీ అధ్యక్షులు జనిగర్ల నాగరాజు, ఉలవపాడు మండల పార్టీ అధ్యక్షులు రాచగర్ల సుబ్బారావు, కందుకూరు మండల పార్టీ అధ్యక్షులు బుస్సారెడ్డి కృష్ణారెడ్డి, లింగసముద్రం మండల పార్టీ అధ్యక్షులు పూరిమెట్ల గురునాథం, వలేటివారిపాలెం మండల పార్టీ అధ్యక్షులు మాదాల లక్ష్మీనరసింహం, రాష్ట్ర విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ చిలకపాటి మధుబాబు, పార్టీ నాయకులు పిడికిటి వెంకటేశ్వర్లు, ఉప్పుటూరి శ్రీనివాసరావు చదలవాడ కొండయ్య, బెజవాడ ప్రసాద్, రెబ్బవరపు మాల్యాద్రి, గోచిపాతల మోషే, రాయపాటి శ్రీనివాసరావు, షేక్ సలాం, మురారిశెట్టి వెంకటసుధీర్, మోదడుగు వెంకటేశ్వర్లు, కొత్తూరు వెంకట సుధాకర్, కాకుమాని ప్రవీణ్, మంచిరాజు మురళి, నందనవనం రాము, చుండూరి శ్రీను, ముచ్చు వేణు, మేడ మల్లికార్జున, షేక్ రూబీ, గుమ్మ శివ, రావూరి రామకోటయ్య, మరియు పట్టణంలోని అన్ని వార్డు అధ్యక్షులు ప్రజలు జేఏసీ సభ్యులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## అవి ప్రభుత్వ వైద్య కళాశాలలే పీపీపీ నిర్వహణలో ఉన్నా సర్కారు పేరుతోనే ఉంటాయి

**రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో కీలక తీర్మానం**
**ఆ కాలేజీలకిచ్చిన భూములను ఇతర అవసరాలకు వాడకూడదు**
**625 పడకల ఆస్పత్రి ఉండాలి**
**150 యూజీ, 24 పీజీ సీట్లతో కళాశాల, వసతి గృహాలు**
**ప్రైవేట్ ఆయుష్ ఆస్పత్రులకు ఇకపై రిజిస్ట్రేషన్ తప్పనిసరి**
**పోలవరంలో రూ.542 కోట్లతో మరిన్ని పనులు**
**ప్రైవేట్ నిర్వహణకు ఫైబర్‌నెట్**
**క్యాబినెట్ భేటీలో నిర్ణయాలు**



అమరావతి, నవంబరు 29 ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యం (పీపీపీ) విధానంలో నిర్మించే వైద్య కళాశాలల నిర్వహణకు సంబంధించి రాష్ట్ర మంత్రివర్గం కీలక నిర్ణయాలు తీసుకుంది. పీపీపీ విధానంలో నిర్మించి, నిర్వహించినా.. ప్రభుత్వ వైద్య కళాశాల, ఆస్పత్రి అనే పేరు పెట్టాలని నిర్ణయించింది. ప్రైవేటు ఆయుష్ ఆస్పత్రుల నియంత్రణ కోసం ఇక నుంచి రిజిస్ట్రేషన్ తప్పనిసరి చేస్తూ తీర్మానించింది. శుక్రవారం అమరావతి సచివాలయంలో సీఎం చంద్రబాబు అధ్యక్షతన క్యాబినెట్ సమావేశం జరిగింది. ఆ సందర్భంగా తీసుకున్న నిర్ణయాలను రాష్ట్ర సమాచార–పౌరసంబంధాలు, గృహనిర్మాణ శాఖల మంత్రి కొలుసు పార్థసారథి విలేకరులకు వెల్లడించారు. ఆదోని, మార్కాపురం, మదనపల్లె, పులివెందుల వైద్య కళాశాలలకు కేటాయించిన కేటాయించిన భూముల్లో 60 ఎకరాల మేర తగ్గిస్తూ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. 'పీపీపీ విధానంలో వైద్య కళాశాలలకు కేటాయించిన భూములను వాణిజ్య అవసరాలకు, వైద్యేతర కార్యక్రమాలకు వినియోగించరాదని స్పష్టం చేసింది. ఈ భూముల్లో 625 పడకల ఆస్పత్రి, 150 యూజీ, 24 పీజీ సీట్లతో కూడిన కళాశాల, వసతి గృహాలు, బోధన, బోధనేతర సిబ్బంది నివాసాల నిర్మాణాలకు ప్రాధాన్యమివ్వాలని నిర్ణయించింది. భవిష్యత్ అవసరాల కోసం ఆయా వైద్య కళాశాలలు... దంత వైద్య, నర్సింగ్ కాలేజీలను, టెలిమెడిసిన్, శిక్షణ, ఆయుష్ కేంద్రాలను ఏర్పాటు చేసుకునేందుకు ఆమోదం తెలిపింది. ఈ అదనపు అభివృద్ధి ద్వారా వచ్చే ఆదాయంలో 3శాతం ప్రభుత్వానికి చెల్లించాల్సి ఉంటుంది' అని తెలిపారు.

మొదటి దశలో చేపట్టే 4 వైద్య కళాశాలలకు గత ప్రభుత్వం 257.50 ఎకరాలు కేటాయించగా.. దానిని 197.71 ఎకరాలకు కుదిస్తూ వైద్యఆరోగ్య శాఖ చేసిన సిఫారసుకు క్యాబినెట్ ఆమోదించింది. పీపీపీ విధానంలో వైద్యకళాశాల, ఆస్పత్రి నిర్వహణలోకి వచ్చినప్పటి నుంచి బోధనాస్పత్రుల్లో పనిచేసే వైద్య, ఇతర సిబ్బందికి జీతాలను రెండేళ్లపాటు ప్రభుత్వమే భరిస్తుంది. కొత్తఆస్పత్రుల నిర్మాణం పూర్తయ్యాక ప్రస్తుత బోధనాస్పత్రులను తిరిగి ప్రభుత్వ పరిధిలోకి తీసుకోవాలని నిర్ణయించింది. ప్రభుత్వ వైద్యకళాశాల, ఆస్పత్రి అనే పేరుతో పాటు ప్రదేశం పేరు కూడా పెట్టి, దాని కింద పీపీపీ భాగస్వామి పేరును కూడా ప్రస్తావించవచ్చు. ఈ పేర్లను 70:30 నిష్పత్తిలో ప్రదర్శించాలి. అలాగే భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకుని, అన్ని రకాల పడకల్లో 70శాతం నగదు రహిత సేవలు పొందే పేదలకు కేటాయించాలని నిర్ణయించారు.

మరిన్ని నిర్ణయాలివీ..

పోలవరం ప్రాజెక్టులో భాగంగా రూ.542.55 కోట్లతో చేపట్టిన మూడు అనుబంధ పనులకు ఆమోదం. పోలవరం గ్రామం నుంచి కుడివైపున స్పిల్‌వే కనెక్టింగ్ టన్నెల్స్, రేడియల్ డ్యామ్‌ల దాకా అనుసంధాన రహదారుల నిర్మాణానికి రూ.117.86 కోట్లు వ్యయమైంది. గ్యాప్–1 నుంచి పోలవరం ఎడమ కాలువకు హెడ్‌రెగ్యులేటర్, కేఎల్ బండ్ వరకు 21 కిలోమీటర్ల మేర రోడ్లు వేసేందుకు రూ. 217.55 కోట్లు ఖర్చుచేయడానికి అంగీకారం. పురుషోత్తపట్నం నుంచి గండిపోచమ్మ తల్లి గుడిదాకా 6 కిమీ మేర రూ.207.50 కోట్లతో రక్షణ పనులు.

ఆంధ్రప్రదేశ్ ఫైబర్‌నెట్ కార్పొరేషన్ లావాదేవీలు, యాజమాన్య నిర్వహణను ప్రైవేటు సంస్థలకు అప్పగించేందుకు ఆమోదం.

పట్టణాలు, నగరాల్లో ఖాళీ భూమిపై విధిస్తున్న పన్నులో 50% భవన నిర్మాణ దశలో మినహాయిస్తూ తెచ్చిన ముసాయిదా బిల్లుకు ఆమోదం.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నూర్‌బాషా/దూదేకుల సంక్షేమ, అభివృద్ధి సంస్థను రద్దు చేసి.. సహకార సంఘాల చట్టం–1964 ప్రకారం 'ఏపీ నూర్‌బాషా/దూదేకుల సహకార ఆర్థిక సంస్థ' అనే కొత్త కార్పొరేషన్ ఏర్పాటుకు ఆమోదం.

ఏపీ రెగ్యులేషన్–కంట్రోల్ ఆఫ్ డిస్‌ప్లే డివైసెస(ప్రమోషన్ ఆఫ్ ప్రొడక్ట్స్ అండ్ సర్వీసెస)కు ఆమోదం. తద్వారా హోర్డింగ్‌లు, బ్యానర్లు, ఇతర ప్రచార పరికరాల ఏర్పాటుకు లైసెన్సుల అనుమతి తప్పనిసరి.

ఎస్సీ, ఎస్టీ వినియోగదారులకు పీఎంఎసజీఎంబీవై కింద రూఫ్‌టాప్, గ్రౌండ్ మౌంటెడ్ సోలార్ ఇన్‌స్టాలేషన్ల అమలుకు నాబార్డు నుంచి రూ.3,762.26 కోట్ల రుణం పొందడానికి ప్రభుత్వ గ్యారెంటీ.

2025–26 ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్‌లో ధాన్యం సేకరణ కోసం జాతీయ సహకార అభివృద్ధి సంస్థ నుంచి మార్క్‌ఫెడ్ ద్వారా తాజాగా 5 వేల కోట్లు రుణం తీసుకుని.. పౌరసరఫరాల సంస్థకు బదలాయింపునకు అంగీకారం.

నోటిఫైడ్ పార్ట్‌నర్స్ అధికారానికి సంబంధించి విశాఖ, అనకాపల్లి జిల్లాల్లో డేటా సెంటర్ ప్రాజెక్టు కోసం 480 ఎకరాల భూమిని భాగస్వాములకు కేటాయించడానికి రైడెన్ ఇన్ఫోటెక్ ఇండియా (గూగుల్ అనుబంధ సంస్థ) అభ్యర్థనకు ఆమోదం.

ఓటర్ల జాబితా తయారీ, ప్రచురణ కోసం ప్రస్తుత అర్హత తేదీకి అదనంగా ఏప్రిల్ 1, జూలై 1, అక్టోబరు 1 తేదీలను ఆమోదించడానికి ఏపీ పంచాయతీరాజ్ చట్ట సవరణకు ముసాయిదా ఆర్డినెన్స్ ప్రతిపాదనకు ఆమోదం.

సవరించిన భారత్ నెట్ ప్రోగ్రాం అమలుకు కొత్త ఎస్పీవీ ఏర్పాటు.. దాని అమలుకు త్వరగా టెండర్ల విడుదలకు ఆమోదం.

కాంట్రాక్టర్లు, ఏజెన్సీల బిల్లుల నుంచి కార్మిక సెస్ రికవరీకి ఓకే. జూ 2024 జూన్ 15 వరకు జరిగిన భూలావాదేవీల క్రమబద్ధకరణకు అనుమతి. 'ఫామ్ టెన్' క్లెయిముల దాఖలు గడువు 2027 డిసెంబరు 31 వరకు పొడిగింపు.

# మెగా రుణ మేళా

**ఒంగోలు క్రైమ్ కౌంటర్ ప్రతినిధి,**కొండపినియోజకవర్గం సింగరాయకొండ మండలంలో డిఆర్ డిఎ వెలుగు ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా రుణమేళా – యూనిట్ల పంపిణీ కార్యక్రమంలో మంత్రి డా.డోలాబాల వీరాంజనేయ స్వామి ప్రకాశం జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు , రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ చైర్మన్ లినూకసాని బాలాజీ రాష్ట్ర మారిటైమ్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్యతో కలిసి పాల్గొని మహిళలకు మెగా రుణమేళా యూనిట్లుజనసేన పార్టీ కొండపి నియోజకవర్గం సమన్వయకర్త కనపర్తి మనోజ్ కుమార్ యూనిట్లు పంపిణీ




చేశారు.ఈ కార్యక్రమంలో భారీ సంఖ్యలో డ్వాక్రా మహిళలు, అధికారులు కూటమి నాయకులు పాల్గొన్నారు.

# సినిమా



## స్పెషల్ సాంగ్‌కు కళ్లు చెదిరే పారితోషకం

టాలీవుడ్‌లో ఒక సినిమా హిట్ కావాలంటే, ప్రత్యేక గీతాలు (ఐటెం సాంగ్స్) కీలకం. మూడు నిమిషాల పాట కోసం హీరోయిన్ డాన్స్ చేస్తే అది మాత్రమే సినిమాను బాక్సాఫీస్ దగ్గర దూసుకుపోయేలా చేస్తుంది. కానీ, ఆ పాటలకు హీరోయిన్లు ఎంత రెమ్యునరేషన్ తీసుకుంటున్నారో తెలుసా? అది చాలా మంది చిన్న హీరోల ఫుల్ రెమ్యునరేషన్ కంటే ఎక్కువ! ఇటీవల ఒక ఫోటో గ్యాలరీలో బయటపడిన వార్తల ప్రకారం, టాలీవుడ్‌లో టాప్ 5 ఐటెం సాంగ్ హీరోయిన్లు కోట్ల రూపాయల పారితోషకం అందుకుంటున్నారు. వాళ్లు ఎవరు, ఎంత తీసుకుంటున్నారో%ొ% ఇప్పుడే చూద్దాం!టాలీవుడ్‌లో ఐటెం సాంగ్స్ అంటే గ్లామర్, ఎనర్జీ, డాన్స్ మ్యాజిక్. హీరోయిన్ ఒక్కసారి పాటలో ఆడితే, ఆ సినిమా మొత్తం హైలైట్ అవుతుంది. ఈ ట్రెండ్‌తోపాటు మొదలైనప్పటి నుంచి రెమ్యునరేషన్ కూడా భారీగా డిమాండ్ చేస్తున్నారు. పాపులారిటీ, డాన్స్ స్కిల్స్, పాత హిట్ పాటలు ఇవన్నీ ఫీజ్‌ను డిసైడ్ చేస్తాయి. ఇప్పుడు, టాప్ 5 లిస్ట్‌లోకి వెళ్దాం

**1. సమంత - రూ. 5 కోట్లు!**

పాన్-ఇండియా స్టార్ సమంత, 'పుష్ప'లో 'ఊ అంటావా మామా' పాటతో ఐటెమ్ సాంగ్ క్వీన్‌గా మారింది. ఆ పాట యూట్యూబ్‌లో 1 బిలియన్ వ్యూస్ క్రాస్ చేసింది. ఆమె ఫీజ్ హీరోల రెమ్యునరేషన్‌ను కూడా మించిపోతుంది. బిజీ షెడ్యూల్‌లో కూడా, ఐటెమ్ సాంగ్స్‌కి గ్రీన్ సిగ్నల్ ఇస్తోంది. ఆమె డాన్స్ మూవ్స్, స్క్రీన్ ప్రెజెన్స్%ొ% పర్ఫెక్ట్ మిక్స్!

**2. తమన్నా భాటియా -రూ. 2 కోట్లు!**

బాలీవుడ్ సినిమాల్లోనూ సందడి చేస్తున్న తమన్నా.. 'జైలర్'లో రజినీకాంత్‌తో ఐటెమ్ సాంగ్ చేసి మరోసారి హిట్ అందుకుంది. గ్లామర్‌తోపాటు డాన్స్ మూవ్స్ ఆమె ప్రత్యేకత. ఆమె ఫిట్‌నెస్, గ్రేస్‌ఫుల్ డాన్స్ వల్ల డైరెక్టర్లు ముందే డేట్స్ బుక్ చేసుకుంటారు. 2 కోట్ల ఫీజ్‌తో ఆమె టాలీవుడ్‌లో టాప్ చాయిస్‌గా ఉంది.

**3. కాజల్ అగర్వాల్ - రూ. 1.5 నుంచి 2 కోట్లు!**

క్లాసిక్ బ్యూటీ, చందమామ కాజల్.. 'జనతా గ్యారేజ్'లో ఎన్టీఆర్‌తో స్పెషల్ సాంగ్ చేసి అదరగొట్టింది. ఆమె స్మైల్, ఎక్స్‌ప్రెషన్స్ స్పెషల్ పాటలకు ప్లస్. ఫీజ్ రేంజ్ 1.5-2 కోట్ల వరకు ఉంది. అయితే ప్రాజెక్ట్ స్కేల్ మీద డిపెండ్ అయ్యి కూడా రెమ్యునరేషన్ వసూలు చేస్తుందట కాజల్. కాజల్ ఐటెమ్ సాంగ్స్‌లో కమ్‌బ్యాక్ చేస్తారా అని ఆమె అభిమానులు కూడా ఎదురుచూస్తున్నారు.

**4. పూజా హెగ్డే - రూ. 1.5 కోట్లు!**

సెన్సేషన్ పూజా హెగ్డే.. 'కూలీ'లో రజినీకాంత్ సినిమాలో ప్రత్యేక గీతం చేసి తాజాగా హైలైట్‌గా నిలిచింది. ఆమె ఎనర్జీ, మోడరన్ లుక్ వల్ల డైరెక్టర్లు ఆమెను ప్రిఫర్ చేస్తున్నారు. 1.5 కోట్ల రెమ్యునరేషన్‌కు ఓకే చేస్తుండడం ఆమెకు ఆఫర్లను తెచ్చిపెడుతోందట. పూజాకు ఐటెమ్ సాంగ్స్‌లో కూడా హిట్ ట్రాక్ రికార్డ్ ఉంది.

**5. శ్రుతి హాసన్ - రూ. 90 లక్షలు!**

మల్టీ-టాలెంటెడ్ శ్రుతి, 'హై నాన్న'లో నానితో 'ఓద్యమ్మ' పాట చేసి ప్రశంసలు అందుకుంది. ఆమె వాయిస్, డాన్స్ కాంబినేషన్ యూనిక్. 90 లక్షల ఫీజ్‌తో కూడా, ఆమె క్లాస్, వైబ్ వల్ల డిమాండ్ ఎక్కువ. శ్రుతి ఐటెమ్ సాంగ్స్‌లో ఎక్స్‌పెరిమెంటల్ టచ్ ఇస్తుంది.

ఈ లిస్ట్ చూస్తే ఐటెమ్ సాంగ్స్ టాలీవుడ్‌లో హీరోయిన్లకు గోల్డ్ మైన్ అనిపించక మానదు. సమంత లాంటి స్టార్స్ 5 కోట్లు తీసుకుంటుంటే, మిగిలినవారు కూడా కోట్ల రూపాయల రేంజ్‌లోనే ఉన్నారు. ఇది వాళ్ల పాపులారిటీ, హిట్ ట్రాక్ రికార్డ్‌కు సాక్ష్యం. అయితే, ఈ పాటలు సినిమా సక్సెస్‌కు ఎంత ఇంపాక్ట్ చేస్తాయో అందరికీ తెలిసిందే. ఈ హీరోయిన్లలో ఎవరి ఐటెమ్ సాంగ్ మీకు ఫేవరెట్?





## సర్వ రోగ నివారిణి.. ఈ పొడిని మీ ఆహారంలో చేర్చుకుంటే..




పసుపు, నల్ల జీలకర్ర, మునగ వంటి మూలికలను మిశ్రమంతో తయారు చేసే పొడి మన ఆరోగ్యానికి ఎంతో ప్రయోజనకరంగా ఉంటుంది. పసుపులో శోథ నిరోధక, యాంటీఆక్సిడెంట్ లక్షణాల ఉంటాయి.ఇవి రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంతో పాటు పేగు ఆరోగ్యానికి సహాయపడుతాయి. ఇక నల్ల జీలకర్రలో థైమోక్వినోన్ ఉంటుంది, ఇది యాంటీమైక్రోబయల్, శోథ నిరోధక ప్రయోజనాలను అందిస్తుంది, మునగ ఇనుము, కాల్షియం వంటి అవసరమైన విటమిన్లతో సమృద్ధిగా ఉండే పోషక శక్తి కేంద్రం. ఇది రక్తంలో చక్కెరను నియంత్రించడంలో, ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గించడంలో, హృదయ సంబంధ ఆరోగ్యానికి మద్దతు ఇవ్వడంలో సహాయపడుతుంది, ఇది సహజ శక్తి, దీర్ఘాయువు కోరుకునే వారికి ఎంతో ప్రయోజనకరంగా ఉంటుంది. కాబట్టి వీటిని మన రోజువారి ఆహారంలో చేర్చుకుంటే ఎలాంటి ప్రయోజనాలు పొందవచ్చో ఇక్కడ తెలుసుకుందాం.పసుపు వల్ల కలిగే ప్రయోజనాలు: పసుపును బంగారు సుగంధ ద్రవ్యం ' అని పిలుస్తారు. దీనిని ఆయుర్వేదం వంటి సాంప్రదాయ వైద్య పద్ధతుల్లో వేల సంవత్సరాలుగా ఉపయోగిస్తున్నారు వైద్య నిపుణుల ప్రకారం.. పసుపుతో ఉండే ప్రధాన క్రియాశీల పదార్థం, కర్కుమిన్, శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్, ఇది ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గించడంలో సహాయపడుతుంది, ఇది అనేక దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలతో ముడిపడి ఉంది. కాబట్టి మీకు ఆర్థరైటిస్, మెటబాలిక్ సిండ్రోమ్ లేదా నిరాశగా అనిపిస్తే గోరువెచ్చని పాలు లేదా హెర్బల్ టీలో చిటికెడు పసుపును కలుపుకొని తాగండి. ఇలా చేయడం వల్ల మీ రోగనిరోధక శక్తి పెరగడంతో పాటు మీ చర్మం సహజ మెరుపును పొందుతుంది.



నల్ల జీలకర్ర వల్ల కలిగే ప్రయోజనాలు: దీవెన విత్తనం అని తరచుగా పిలువబడే నల్ల జీలకర్ర సాంప్రదాయ వైద్యంలో ఒక విలువైన మూలికగా పరిగణించబడుతుంది. ఈ చిన్న విత్తనంలో ఉండే థైమోక్వినోన్ కారణంగా ఇది శక్తివంతమైనదిగా నిలిచింది. థైమోక్వినోన్ యాంటీ ఇన్ఫ్లమేటరీ, యాంటీమైక్రోబయల్, రోగనిరోధక శక్తిని పెంచే లక్షణాలను కలిగి ఉంటుందని వైద్య నిపుణులు చెబుతున్నారు. దీన్ని మన ఆహారంలో చేర్చుకోవడం ద్వారా ఇది మన శరీర సహజ సమతుల్యతను కాపాడుతూనే.. జీర్ణక్రియ నుండి శ్వాస వరకు వివిధ శరీర వ్యవస్థలకు మద్దతు ఇస్తుంది .మునగ వల్ల కలిగే ప్రయోజనాలు: మిరాకిల్ ట్రీ' అని తరచుగా ప్రశంసించబడే మునగ అనేక పోషకాలతో నిండి ఉంటుంది, దానిలోని ప్రతి భాగంలో విటమిన్లు %ూ, జ, జు%, కాల్షియం, పొటాషియం, అమైనో ఆమ్లాల శ్రేణి వంటి ముఖ్యమైన పోషకాలు ఉంటాయి. ఇది మీ ఆరోగ్యానికి సూపర్ ఫుడ్ అని చెప్పవచ్చు. దీనిలోని యాంటీఆక్సిడెంట్లు కణాల వృద్ధాప్యం, దీర్ఘకాలిక మంటకు కారణమయ్యే ఫ్రీ రాడికల్స్‌తో పోరాడటానికి సహాయపడతాయి. కొన్ని పరిశోధనల ప్రకారం.. మోరింగ కొలెస్ట్రాల్, రక్తంలో చక్కెర స్థాయిలను నిర్వహించడానికి, అలసటను తగ్గించడంలో సహాయపడుతుంది. ఇందులో ఐరన్ ఎక్కువగా ఉన్నందున ముఖ్యంగా మహిళలకు వారి ఋతుస్రావం సమయంలో లేదా ప్రసవ తర్వాత ప్రయోజనకరంగా ఉంటుంది .



మన దైనందిన జీవితంలో ఈ మూలికల ఉపయోగాలు ఏమిటి?

పసుపు: ప్రతి రోజూ మార్నింగ్ మీరు తీసుకునే స్మూతీలలో లేదా సూప్‌లలో అదనపు రుచి కోసం ఒక టీస్పూన్ పసుపు కలపండి. దీంతో నల్ల మిరియాలను చేర్చడం అస్సలు మర్చిపోకండి, ఎందుకంటే ఇది మీ శరీరం కర్కుమిన్‌ను బాగా గ్రహించడంలో సహాయపడుతుంది .

నల్ల జీలకర్ర: నల్ల జిలకర్రను గోరువెచ్చని నీటిలో నానబెట్టి ప్రతిరోజూ ఉదయం తాగితే ప్రశాంతంగా ఉంటుంది. ఇది మీకు అనేక రకాల ప్రయోజనాలను అందిస్తుంది. లేదా సలాడ్లపై చల్లుకుంటే పేగు ఆరోగ్యానికి తోడ్పడుతుంది. అవి వివిధ వంటకాలకు రుచిని పెంచడంతో పాటు మీ రోగనిరోధక శక్తిని కూడా పెంచుతాయి.

మునగ: మీ ఉదయపు ఉత్సాహాన్ని పెంచడానికి మీరు తాగే డ్రింక్స్‌లో మునగ పొడిని జోడించండి లేదా మీ బ్రేక్‌ఫాస్ట్‌లో ఈ పొడిని కలుపుకొని తినడం వల్ల మీరు తక్షణ శక్తిని పొందచ్చు. వీటిని మీరు క్రమం తప్పకుండా మీ రోజువారి జీవితంలో చేర్చుకోవడం ద్వారా దీర్ఘకాలంలో ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు. అలాగే మీరు ఎలాంటి వ్యాధుల బారీన పడకుండా మీ శరీరాన్ని కాపాడుకోవచ్చు.

(గమనిక: పైన పేర్కొన్న అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే అందించబడినవి.. వీటిని టీవీ9 ధృవీకరించట్లేదు.. వీటిపై మీకేవైనా సందేహాలు ఉన్నా.. లేదా ఉపయోగించాలనుకున్నా.. వైద్యులను సంప్రదించండి)

## పాత గెలుపు గుర్రాలే కావాలంటున్న నీతా అంబానీ




రెండుసార్లు మహిళా ప్రీమియర్ లీగ్ ఛాంపియన్ అయిన ముంబై ఇండియన్స్, %ఔూ% 2026 సీజన్ కోసం ఒక స్ట్రాంగ్ స్క్వాడ్‌ను సిద్ధం చేసింది. వేలానికి ముందు ఐదుగురు కీలక ఆటగాళ్లను రిటైన్ చేసుకున్న ముంబై ఇండియన్స్, వేలంలో న్యూజిలాండ్ స్టార్ ప్లేయర్ అమెలియా కెర్ కోసం ఏకంగా రూ.3 కోట్ల భారీ మొత్తాన్ని వెచ్చించింది. పాత ఆటగాళ్లైన షబ్నిమ్ ఇస్మాయిల్, సంస్కృతి గుప్తా, సజన సజీవన్ మళ్లీ జట్టులోకి రావడంతో ముంబై జట్టు మరింత పటిష్టంగా కనిపిస్తోంది. ముంబై ఇండియన్స్ ఫ్రాంచైజీ యజమాని నీతా అంబానీ, తాము గతేడాది జట్టులోని ఎక్కువ మంది ఆటగాళ్లను తిరిగి కొనుగోలు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు.గత గురువారం (నవంబర్ 27) జరిగిన మహిళా ప్రీమియర్ లీగ్ వేలం గురించి మాట్లాడిన ముంబై ఇండియన్స్ సహ-యజమాని నీతా అంబానీ, వేలం రోజు చాలా ఉత్సాహంగా, కొన్నిసార్లు టెన్షన్‌గా కూడా గడిచిందని అన్నారు. 2025లో ఛాంపియన్‌గా నిలిచిన జట్టులోని ఎక్కువ మంది ఆటగాళ్లను తిరిగి కొనుగోలు చేయడమే తమ ప్రధాన వ్యూహమని ఆమె వెల్లడించారు. కీలకమైన ఆటగాళ్లు తిరిగి జట్టులోకి రావడం పట్ల ఆమె సంతోషం వ్యక్తం చేశారు. వేలంలో అమెలియా కెర్ తిరిగి జట్టులోకి రావడం అలాగే షబ్నిమ్ ఇస్మాయిల్, సైకా ఇషాక్, సజన సజీవన్, సంస్కృతి గుప్తా వంటి నలుగురు భారతీయ ప్లేయర్లు మళ్లీ రావడం ముంబై ఇండియన్స్‌కు పెద్ద బలం అని ఆమె అన్నారు. అంతేకాకుండా రాహిలా ఫిర్దౌస్, నల్లా క్రాంతి రెడ్డి, త్రివేణి వశిష్ఠ వంటి యువ ప్రతిభావంతులతో పాటు, పూనమ్ ఖేమ్నార్, మిల్లీ ఇల్లింగ్‌వర్త్, నికోలా కేరీలను కూడా ముంబై ఇండియన్స్ ఫ్యామిలీలోకి స్వాగతించారు. ముంబై ఇండియన్స్ జట్టు ఇప్పటికే కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్‌తో పాటు, నాట్ సైవర్-బ్రంట్, హేలీ మాథ్యూస్, అమన్‌జోత్ కౌర్, జి కమలిని వంటి ఐదుగురు కీలక ఆటగాళ్లను రిటైన్ చేసుకుంది. వేలంలో ఇటీవల టీ20 ప్రపంచ కప్ ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్?గా నిలిచిన అమెలియా కెర్, ఫాస్ట్ బౌలర్ షబ్నిమ్ ఇస్మాయిల్ తిరిగి రావడం కోర్ టీమ్‌ను మరింత పటిష్టం చేసింది. ప్రపంచ కప్ విజేత కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ కూడా న్యూఢిల్లీలో జరిగిన వేలానికి హాజరై, వేలం టేబుల్‌పై వ్యూహాలను రచించడంలో కీలక పాత్ర పోషించారు.వేలంలో తన అనుభవం గురించి కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ మాట్లాడుతూ.. "నేను మొదట్లో కొంచెం కంగారు పడ్డాను, కానీ మేము ప్రణాళిక చేసిన విధానం, అందరి భాగస్వామ్యం నాకు చాలా బాగా నచ్చింది. నీతా అంబానీ ఎప్పుడూ జట్టుకు సపోర్టుగా ఉండి మాకు అండగా నిలుస్తారు. మా పాత సహచరులలో ఎక్కువ మందిని మేము తిరిగి పొందాము. ఇది ఆ ఆటగాళ్లపై జట్టుకు ఉన్న నమ్మకాన్ని చూపుతుంది" అని అన్నారు. ముంబై ఇండియన్స్ విజయాలలో సైకా, సజన, సంస్కృతి వంటి ఇండియన్ ప్లేయర్లు కీలక పాత్ర పోషించారు. వారు టోర్నమెంట్‌లో ఎదుగుతున్న స్టార్ ప్లేయర్‌లుగా నిలిచారు. ముంబై ఇండియన్స్ జట్టు.. అనేక ప్రపంచ కప్‌ల విజేత అయిన నికోలా కేరీ, యువ ఫాస్ట్ బౌలర్ మిల్లీ ఇల్లింగ్‌వర్త్ అనే ఆస్ట్రేలియన్ జోడీని కూడా తమ జట్టులో చేర్చుకుంది. అలాగే యంగ్ ఇండియన్ టాలెంటుకు సపోర్ట్ ఇచ్చే తమ విధానానికి అనుగుణంగా, భారతీయ ఆల్‌రౌండర్‌లు నల్లా క్రాంతి రెడ్డి, త్రివేణి వశిష్ఠలను కూడా కొనుగోలు చేసింది. వీరిద్దరూ తొలిసారి డబ్ల్యూపీఎల్ లో ఆడనున్నారు.




Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006. Published by Katikala Vara Prasad. at H.No. 1-94, Nekunampuram, Pokur, Prakasam, Andhra Pradesh - 523113. Editor. Katikala Vara Prasad. RNI- 2015/62250, Reg No: APTEL/25/A2843. Ph:9849707349 email:kvp6858@gmail.com